
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, మే 29, 2026 పేజీలు :9







## సురవరం సేవలు తెలంగాణ చైతన్యానికి దిక్సూచి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



# తడిసిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

-ధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి తావులేకుండా చూడాలి
-ఓపీఎంఎస్ నమోదు,ట్రక్ షీట్లు,లోడింగ్, అన్లోడింగ్ పై ఆరా
-మిల్లుల వద్ద లారీలు ఆగకుండా తగు చర్యలు చేపట్టాలి,
-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్



నాగర్ కర్నూల్ : మే 28 (ప్రజా జ్యోతి) రైతులు పండించిన ప్రతి గింజకు సరైన ధర దక్కేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అన్నారు.రైతులు ధాన్యం అమ్మకానికి వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా,పారదర్శకంగా నిర్వహించి తేమ కారణంగా తడిసిన వరి,మొక్కజొన్న ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.గురువారం

# రైతుల్లో ఆందోళన అవసరం లేదు

**వచ్చే 15 రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేస్తాం**
**అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి మే 28 ప్రజాజ్యోతి**

వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం ప్రతి ఒక్క గింజను కొనుగోలు చేసి, వచ్చే 15 రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండలం చిట్యాల శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం నిల్వ కోసం అదనంగా ఏర్పాటు చేసిన గోదామును అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి సందర్శించి

## త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్



మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్ద బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఖురాన్ లో చెప్పిన విషయాలను తూచా తప్పకుండా ప్రతి ముస్లింలు పాటించాలన్నారు. శాంతియుతంగా జీవించాలని, పేదలకు సాయం చేయాలని, ప్రజలందరూ ధనిక, పేద తేడా లేకుండా పండుగ జరుపుకోవాలని తెలిపారు. త్యాగానికి బక్రీద్ పండుగ నిదర్శనం అని అన్నారు. ప్రార్థన అనంతరం చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

## సురవరం సేవలు తెలంగాణ చైతన్యానికి దిక్సూచి

మహబూబ్‌నగర్, మే 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ ప్రజలను చైతన్యవంతులను చేయడంలో సురవరం ప్రతాపరెడ్డి చేసిన కృషి అమోఘమని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సురవరం ప్రతాప్‌రెడ్డి ఒక వర్గానికి లేదా ఒక ప్రాంతానికే పరిమితమైన మహనీయుడు కాదని, తెలంగాణ సమాజ చైతన్యానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. ఆయన జీవితం, సాహిత్య సేవలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో కవులే లేరని విమర్శలు వచ్చిన సమయంలో 350 మందికి పైగా కవులతో "గోల్కొండ కవుల సంచిక"ను ప్రచురించి విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చిన మహోన్నత వ్యక్తి సురవరం అని కొనియాడారు. తెలంగాణ సాహిత్యానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన గొప్ప చరిత్రకారుడు, సాహితీవేత్తగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు.

# తడిసిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

అచ్చంపేట మండలం చెన్నారం గ్రామంలోని లలిత ఉమామహేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్‌తో పాటు నడింపల్లి గ్రామం లోని వెంకటేశ్వర కాటన్ మిల్లులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మిల్లులలో నిల్వ ఉంచిన వరిమొక్కజొన్న ధాన్యాం బస్తాల నిలువలను పరిశీలించి నిల్వ సామర్థ్యం,కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ పై అధికారులతో సమీక్ష నిర్వహించి మిల్లులలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలా నిల్వ చేస్తున్నారో,గిడ్డంగుల సామర్థ్యం ఎంత ఉందో,నాణ్యత పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలుసుకుని ధాన్యం నిల్వలో నిర్లక్ష్యం వహిస్తే నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది కాబట్టి వర్షాల నేపథ్యంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వరి, మొక్కజొన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేయాలని,నిల్వ గిడ్డంగులు పరిశుభ్రంగా ఉంచాలని,హమాలీల సంఖ్య, అందుబాటులో ఉన్న హమాలీల వివరాలు తెలుసుకొని,అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేయాలని రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా తూకం ప్రక్రియ, రవాణా ఏర్పాట్లను వేగవంతం చేయాలని ధాన్యం కొనుగోలు అనంతరం వెంటనే మిల్లింగ్ ప్రక్రియకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు సమయంలో తేమ శాతం,నాణ్యత ప్రమాణాలను పరిశీలించి పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు.రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ప్రతి దశలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు.అనంతరం పలువురు రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను విని ధాన్యం కొనుగోలు,రవాణా,చెల్లింపుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకుని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అధికారులు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లాలో

## రైతుల్లో ఆందోళన అవసరం లేదు

అక్కడ జరుగుతున్న అన్లోడ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం ప్రతి ఒక్క గింజను కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. వచ్చే 15 రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తిస్థాయిలో కంప్లీట్ చేస్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఆ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బాయిల్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అకాల వర్షం కారణంగా 600 మెట్రిక్ టన్నుల ధాన్యం తడవగా వాటిని బాయిల్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు. జిల్లాలో గత రెండేళ్ల నుంచి రికార్డు స్థాయిలో వరి ధాన్యం దిగుబడులు వస్తున్నాయని తెలిపారు. గతంలో సీజన్ కు 1,50,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చేదని, గత రెండేళ్ల కాలం నుంచి ఒక సీజన్ కు జిల్లాలో 2,50,00 మెట్రి టన్నుల వరకు ధాన్యం దిగుబడి వస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో అత్యధిక దిగుబడి ధాన్యం నిల్వ కోసం గోదాముల్లో స్థలం కొరత ఏర్పడుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఈసారి వరి ధాన్యం కోతలు ఆలస్యంగా ప్రారంభం కావడం, బీహార్ నుండి వచ్చే హమాలీల కొరత కూడా కొనుగోళ్ల ప్రక్రియ నెమ్మదిగా సాగడానికి ఒక కారణమని తెలిపారు. జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు 1,50,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించడం జరుగుతోందని, ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల దాకా కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని 45 ప్రాంతాల్లో అన్లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం నిలువకు స్థలం కొరత ఏర్పడిన నేపథ్యంలో చిట్యాల మార్కెట్ యార్డులోని షెడ్ 1 ను గోదాముగా మార్పిడి చేసుకొని ధాన్యాన్ని అన్లోడింగ్ చేసి నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అదనంగా స్థలాలను ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హమాలీలను సైతం వీలైనంత ఎక్కువ మందిని రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం కలెక్టర్ చిమనగుంటపల్లి శివారులో ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర గోదామును సందర్శించి అక్కడ కూడా అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. హమాలీలను ఎక్కువ మందిని రప్పించి అన్లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, కార్మిక శాఖ అధికారి రవి, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్, డి సి ఓ రాణి, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై ఆంజనేయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.




## బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక...

### ప్రభుత్వ వి ప్ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి



**మహబూబ్ నగర్ మే 28**

పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ నగరంలోని మయూరి పార్కు వద్ద గల హైలే హద్దీస్ ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ ఁ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే గారు ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం త్యాగం, నిస్వార్థత, దానధర్మాల ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. సమాజంలో పరస్పర ప్రేమ, సౌహార్దం, సహనం పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. సమాజంలో మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి పండుగ మనలోని మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంచేందుకు దోహదపడుతుందని చెప్పారు. ముఖ్యంగా బక్రీద్ పర్వదినం మనకు త్యాగం, పరస్పర సహకారం, పేదలకు సహాయం చేయడం వంటి విలువలను గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా విద్యా రంగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, డిజిటల్ లెర్నింగ్ సెంటర్ల స్థాపన, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన వంటి చర్యలతో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నామని వివరించారు. అలాగే, సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. చిన్న చిన్న విభేదాలను పక్కనబెట్టి సోదరభావంతో జీవిస్తేనే సమాజం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ బిన్ బదర్, మహ్మద్ సలీమ్, జియొద్దీన్ సైఫ్, నేమతుల్లా సాబ్, జాబేర్ బిన్ సయీద్, ఇస్సా అమోధి తదితరులు పాల్గొన్నారు .

## రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని దించుకోవడంలో ప్రభుత్వానికి సహకరిరేయులు, మిల్లర్లు ఇతర అధికారులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

వనపర్తి మే 28.

జిల్లాలోని రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని దించుకోవడంలో ప్రభుత్వానికి సహకరించి, సమన్వయంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వరి ధాన్యం నిల్వ కోసం అదనపు స్థలాల అంశంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు వచ్చిన నేపథ్యంలో వరి ధాన్యం నిల్వ కోసం అదనపు స్థలం అవసరం ఏర్పడుతోందని తెలిపారు. కాబట్టి జిల్లాలోని రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని దించుకోవడంలో ప్రభుత్వానికి సహకరించి, అన్లోడ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మిల్లర్ల వారీగా గోదాములలో ఖాళీ స్థలాలపై చర్చించిన కలెక్టర్ అదనంగా వారికి ధాన్యం బస్తాల కేటాయింపు పై సూచనలు చేసి, వేగంగా దింపుకోవాలని ఆదేశించారు. నిల్వ కోసం అందుకు తగ్గ అద్దె చెల్లించడం జరుగుతుందని తెలిపారు. డి.సి.ఎస్.ఓ. కాశీ విశ్వనాథ్, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై ఆంజనేయులు, మిల్లర్లు ఇతర అధికారులు

# సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలి

### -ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు
### -ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : మే 28(ప్రజా జ్యోతి)**
ఇస్లాం మతానికి మూల స్తంభాలైన రోజా,జకాత్, నమాజ్,హజ్ సూత్రాలను పాటిస్తూ ముస్లింలు సోదరభావంతో ముందుకు సాగుతూ పండగలను జరుపుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.బక్రీద్



పండుగ సందర్భంగాగురువారం జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులోగల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్, కూచకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మానవాళిని జాగృతపరిచిమనలోని త్యాగనిరతిని చాటిచెప్పే పవిత్రమైనఈ వేడుకను సంతోషంగా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్,,వినోద్,కౌన్సిలర్లు,మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్

### - ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన శివసేనారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు, మే 28 (ప్రజాజ్యోతి):**
ముస్లిం సోదర సోదరీమణుల పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్-ఉల్-అధా) ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వనపర్తి డీసీసీ చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి కోరారు. గురువారం పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలను స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం



నిండాలని, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, పెబ్బేరు మండల అధ్యక్షుడు రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మైనార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ మండలంలో బక్రీద్ పండుగ వైభవం





**నారాయణపేట ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి**
మరికల్ మండల కేంద్రంలో, గురువారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, నారాయణపేట రోడ్డుకు వెలసిన ఈద్గాహ దగ్గర బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రత్యేక ప్రార్థన అనంతరం ఆదర్శ మిత్రత్వం మరికల్ మండల కేంద్రంలో బక్రీద్ పండుగ రోజు యూసఫ్, మరియు,మహబూబ్ పాషా, లు ,అనే మిత్రులు అద్భుతంగా నిలిచారు. ప్రతి పండుగకు ఒకే దగ్గర ఉంటూ, కలిసిమెలిసి గడిపడం వీరి ప్రత్యేకత. వీరు ఆదర్శప్రాయంగా పండుగ జరుపుకున్నారు. "నిజంగా మిత్రులు అంటే ఇలా ఉండాలి" అనే సందేశాన్ని ప్రజలకు ఇచ్చారు. ఈవిషయం అక్షర కలం విలేకరి సయ్యద్, వీరి ఈద్‌గా ఫోటోను తన కెమెరాలో బంధించారు. బక్రీద్ పండుగ శుభాకాంక్షలు. తెలియజేసుకుంటూ కనిపించిన ఆ ఫోటో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ మిత్రుల మిత్రత్వం అందరికీ స్ఫూర్తిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పండగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ చాలా అద్భుతంగా కనిపించారు.
వీరి స్నేహం మనందరికీ ఆదర్శప్రాయంగా కావాలని కోరుకుందాం, మీరు ఇలాగే కలిసిమెలిసి జీవితాన్ని అద్భుతంగా సాధించాలని వేడుకుందాం.

## లిటిల్ విల్లా స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి






**నాగర్ కర్నూల్ : మే 28(ప్రజా జ్యోతి)**
మహబూబ్ నాగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ విల్లా పాఠశాలను నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యేకు స్వాగతంపలికి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ,నాణ్యమైన విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు తేజోవంతంగా మారుతుందని గ్రామీణ మరియు పట్టణాలలోఆధునిక విద్య అందుబాటులోకి రావడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,విద్యార్థులతల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజాపూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**రాజాపూర్ / మహబూబ్ నగర్, మే 28 ( ప్రజా జ్యోతి )**
రాజాపూర్ మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి గంప శ్రీనివాస్ గురువారం సందర్శించి ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లను పరిశీలించారు. రాజాపూర్, చిన్నరెల్లి గ్రామాలలో పీఏసీఎస్, ఐకేపీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరిగింది. అదేవిధంగా రవాణా కాంట్రాక్టర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడిన అధికారులు అదనపు లారీలను అత్యవసరంగా ఏర్పాటు చేసి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న మొత్తం ధాన్యాన్ని వచ్చే మూడు రోజులలో పూర్తిస్థాయిలో తరలించేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీలకు స్పష్టమైన సూచనలు చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు మరియు రవాణా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు.



# ఆశా వర్కర్లకు ప్రతి నెల ఒకటవ తేదీన పారితోషకాలు చెల్లించాలి

కొల్లాపూర్ మే 28 ప్రజాజ్యోతి
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి.బిచ్చమ్మ ఆశ యూనియన్ వనపర్తి జిల్లా కార్యదర్శి18,000 వేల ఫిక్సిడ్ వేతనం, ఇవ్వాలి బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి ఇంటి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు గారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ తమ సమస్యల్ని పరిష్కరించే విధంగా క్యాబినెట్లో చర్చించి మీ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం జరిగిన ధర్నాలో నాయకులు
ఈ సందర్భంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కళావతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివవర్మ, వనపర్తి జిల్లా కార్యదర్శి బుచ్చమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చెన్నమ్మ ,శివ లీల, లు మాట్లాడుతూఆశా వర్కర్లకు ప్రతి నెల 1వ తేదీన పారితోషికాలు వచ్చే విధంగా చూడాలని, రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారు. నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్యారెంటీ ఫిక్సిడ్ వేతనం కూడా ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయం చేయలేదు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినా, ఇంకా అమలు చేయటం లేదు. పి.ఆర్.సి. ఎరియర్స్, లెప్రసీ, పల్సపోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయి. కావున పై సమస్యలు పరిశీలించి, ఈ క్రింది డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతున్నాము.
ప్రతి నెల 1వ తేదీన ఆశా వర్కర్లకు పారితోషికాలు చెల్లించాలి.ఆశా వర్కర్లకు రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి.ఆశాలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500/-ల పారితోషికాలను వెంటనే అమలు చేయాలి.2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పి.ఆర్.సి. ఎరియర్స్ వెంటనే



చెల్లించాలి.2022 నుండి 2025 వరకు నాలుగు సంవత్సరాల లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ పెండింగ్ డబ్బులు చెల్లించాలి.ఎగ్జామ్ డ్యూటీలకు అదనపు పారితోషికాన్ని ప్రభుత్వం నిర్ణయించాలి.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 50 లక్షల ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులకు వెంటనే జి.ఓ. లు ఇవ్వాలి.పి.ఎఫ్.. ఇ.ఎస్.ఐ., సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలి.ఎ.ఎన్.ఎం.జి.ఎన్.ఎం. ట్రైనింగ్పూర్తి చేసిన ఆశా వర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం వెంటనే నిర్ణయించాలి.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం మరియు పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఎ.ఎన్.సి., పి.ఎన్.సి. తదితర టార్గెట్సు రద్దు చేస్తూ సర్క్యులర్ జారీ చేయాలి.రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలి.సంవత్సరానికి 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులివ్వాలి.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి.ఆశాలతో చీజణ ఆన్లైన్ పని చేయించకూడదు. స్పూటమ్ డబ్బాలు మోయించకూడదు.పూనమ్ క్లాత్తో కూడిన క్వాలిటీ యూనిఫాం సప్లై చేయాలి.ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటిని గుర్తించాలి.ప్రభుత్వ అన్ని ఆస్పత్రుల్లో ఆశాలకు ప్రత్యేకంగా రెస్టు రూమ్లు ఏర్పాటు చేయాలి.ఆశాలకు పనిభారం తగ్గించాలి. పారితోషికం లేని పనులు చేయించకూడదు. 20.ఆశలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారి సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో. యూనియన్ నాయకురాలు సుజాత, విజయలక్ష్మి, జ్యోతి, శారద, వెంకటమ్మ, వరలక్ష్మి, జయమ్మ, ఆదిలక్ష్మి చిన్న లక్ష్మమ్మ, అరుణ, మల్లికాంత, మల్లేశ్వరి, రవణమ్మ, కర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

మూసాపేట, మే 28 ( ప్రజా జ్యోతి ) మూసాపేట మండలంలోని వేముల, కొమిరెడ్డిపల్లి, మహమ్మద్ హుస్సేన్‌పల్లి, నందిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ సందర్శించారు. మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వేముల గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం రవాణాకు ఇంకా రెండు లారీలు అవసరమని రైతులు జిల్లా వ్యవసాయ అధికారికి వివరించారు. అలాగే కొమిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రంలో మరో లారీ ఏర్పాటు చేయాలని రైతులు, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి కోరారు. దీనిపై స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే లారీలు ఏర్పాటు చేయాలని సూచించారు. మహమ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో 6000 గన్ని బ్యాగులు, అదనంగా ఆరు లారీలు అవసరమని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కొంత ధాన్యం రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ కాక ఆలస్యం జరుగుతోందని కూడా రైతులు వివరించారు. దీనిపై జిల్లా వ్యవసాయ అధికారి పౌర సరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి ధాన్యం రవాణా, లారీల ఏర్పాటు, గన్నీ బ్యాగుల సరఫరాకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ లో పెండింగ్ ఎంట్రీలను వెంటనే నమోదు చేసి రైతులకు ధాన్యం చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు.



## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

నారాయణపేట ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి
గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు డిమాండ్ చేశారు. పవిత్ర గోమాత వధను ప్రోత్సహించేలా ఓ వర్గం చేస్తున్న కుట్రను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని వీరసావర్కర్ చౌరస్తాలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. గోరక్షణ కోసం దేనికైనా సిద్ధమన్నారు. గో సంరక్షణ కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. హిందూ సమాజ భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను విజ్ఞప్తి చేశారు.దేశంలోని 50/: శాతానికి పైగా ఆయా రాష్ట్రాల్లో గోవధ నిషేధ చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. గోవధకు పాల్పడిన...గోవధను ప్రోత్సహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అంతకు ముందుగా వీర సావర్కర్ జయంతి వేడుకలను జరిపారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివ కుమార్, వీఎచ్ పీ పట్టణ అధ్యక్షులు మురళి భట్టాడ్, కడుదాస్ ప్రవీణ్, వడ్ల శ్రవణ్, రఘువీర్ యాదవ్, సందీప్, చెన్నారెడ్డి, , ఆకాష్, రవి కుమార్ గౌడ్, సతీష్, డా . బాలాజీ, కర్లీ రాజ శేఖర్, అనిల్ రెడ్డి, కోట్ల చరణ్ రెడ్డి , బాలకృష్ణ, రవి, నరసింహ, కిరణ్, నరేష్, పోలేమోని అంజి, వెంకటేష్, తరుణ్, రేణుక, అక్షర పాల్గొన్నారు.



## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



కొల్లాపూర్ మే 28 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని సోమశిల గ్రామానికి చెందిన పుట్టపోగు కృష్ణయ్య కుమారుడు పుట్టపోగు రామచంద్రుడు 7 సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తుగా కృష్ణానదిలో పడి మరణించారు. అప్పుడే దరఖాస్తు చేసుకున్నప్పటికీ గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ఈ యొక్క దరఖాస్తును నిలుపుదల చేయడం, మళ్లీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆ యొక్క దరఖాస్తు గూర్చి అధికారులతో మాట్లాడి సమస్యను మంత్రి పరిష్కరించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా మూడు లక్షల రూపాయలు 3,00,000/- చెక్కును బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.
కార్యక్రమంలో ఆర్డీవో కొల్లాపూర్ మండల ఎమ్మార్వో సోమశిల గ్రామ ఉపసర్పంచ్ ఖాదర్ బాషా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతూరి రామకృష్ణ,గోరేటి రామ్మోహన్,రెడ్డి చిన్న కురుమయ్య , రెడ్డి కాశన్న , బోయ నరసింహ,లింగన్న, రెడ్డి వెంకటేశ్వర్లు,ఉప్పరి రామకృష్ణ, కురుందాస్ వెంకటేష్ జగన్, భాస్కర్ ,చంద్రశేఖర్ తుదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ ఐక్యతకు చిహ్నం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, మే 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) బక్రీద్ పండుగ ఐక్యతకు చిహ్నమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని న్యూ గంజ్ రహమానియా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని పేర్కొన్నారు. సేవాభావం, పరస్పర సహకారం వంటి విలువలతో కులమతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా, సహనంతో జీవించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత , డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుకు అండగా నిలిచిన ప్రభుత్వం

## – భూత్పూర్ మండలం హస్నాపూర్‌లో 156 బస్తాల ధాన్యం పారా బాయిల్డ్ రైస్ మిల్లుకు తరలింపు



**భూత్పూర్, మే 28 ( ప్రజా జ్యోతి )**
రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తోంది.భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన రైతు కె. శ్రీనివాసులు నిల్వ చేసిన వరి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా తడిసిపోయింది. రైతు పరిస్థితిని గమనించిన జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే స్పందించి రైతుకు నష్టం కలగకుండా చర్యలు ప్రారంభించింది. బుధవారం హస్నాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రవి నాయక్, సంబంధిత అధికారులు సుమారు 150 నుంచి 200 వరి సంచులు వర్షపు నీటిలో తడిసిపోయినట్లు గుర్తించారు. రైతుకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు తాటికొండలోని నరహరి పారా బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యంతో చర్చించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేలా సమన్వయం చేశారు. గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ మరోసారి హస్నాపూర్ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. తడిసిన ధాన్యాన్ని బస్తాల్లో నింపి తూకం నిర్వహించి, మొత్తం 156 బస్తాలను ట్రాక్టర్ల ద్వారా సమీపంలోని నరహరి పారా బాయిల్డ్ రైస్ మిల్‌కు తరలించారు. అనంతరం మిల్లర్‌కు ఫోన్ ద్వారా వెంటనే ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్‌కు మిల్లర్ అక్‌నాలెడ్జ్ చేసిన వెంటనే ట్రక్ షీట్ జనరేట్ చేసి రైతుకు కనీస మద్దతు ధర (మీస్రా) చెల్లింపులు అత్యవసరంగా విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా రైతు కె. శ్రీనివాసులు మాట్లాడుతూ, “తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తామని చెప్పడమే కాకుండా, నా విషయంలో ఆచరణలో చూపించింది. నా వంటి నిరుపేద రైతులకు ఈ ప్రభుత్వం నిజమైన అండగా నిలుస్తోంది. జిల్లా కలెక్టర్ గారికి, వచ్చిన అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. రెండు రోజులలో ఎంఎస్పీ మొత్తం నా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని అధికారులు ధైర్యం చెప్పడంతో ఎంతో భరోసా కలిగింది” అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తుల సమయంలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తూ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు తెలిపారు.

# మహిళా పెట్రోల్ బంక్ ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ల బృందం



**నారాయణపేట ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి**
నారాయణ పేట జిల్లా కేంద్రంలో డీఆర్డీఏ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా పెట్రోల్ బంక్ ను గురువారం ట్రైనీ కలెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి ఐ ఎస్, సచిన్ , ఐ ఎస్ సురేష్ , ఐ ఎస్ పారస్ ఐ ఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య సభ్యులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులతో ట్రైనీ కలెక్టర్ల బృందం మాట్లాడారు.
పెట్రోల్ బంక్ పెట్టాలనే ఆలోచన ఎలా వచ్చింది?.. అధికారుల సహకారం? ఎంత పెట్టుబడి పెట్టారు? ప్రస్తుతం ఎంత లాభం లో నడుస్తుంది ? తదితర వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా సమాఖ్య సమావేశానికి హాజరైన అప్పటి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సలహా మేరకు తాము పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ముందుకు వచ్చామని, కోయ శ్రీహర్ష డిఆర్డిఏ కార్యాలయం పక్కనే ఉన్న 6 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఇచ్చి, భారత్ పెట్రోలియం కంపెనీ తో రూ. కోటి 10 లక్షలు ఇప్పించారని, జిల్లా మహిళా సమాఖ్య నుంచి 35 లక్షలు పెట్టుబడి పెట్టి పెట్రోల్ బంక్ పనులు ప్రారంభించామని జిల్లా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి తెలిపారు. అయితే అంతలోనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బదిలీ కావడంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు మధ్యలోనే నిలిచి పోతుందని తాము భావించామని, కానీ కోయ శ్రీహర్ష స్థానంలో జిల్లా కలెక్టర్ గా వచ్చిన సిక్తా పట్నాయక్ ను కలిసి పెట్రోల్ బంక్ గురించి తెలియ జేయడంతో ఆమె సానుకూలంగా స్పందించడంతో పెట్రోల్ బంక్ పనులు పూర్తయ్యాయని, అన్ని అనుమతులతో 2025 ఫిబ్రవరి 21 న రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింప చేసుకున్నట్లు మహిళా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి వివరించారు. ఇప్పటిదాకా మహిళా పెట్రోల్ బంక్ ద్వారా 10 లక్షల 23 వేల లీటర్ల పెట్రోల్, 11లక్షల 62 వేల లీటర్ల డీజిల్ విక్రయించగా 61 లక్షల ఆదాయం వచ్చిందని, వేతనాలు, ఇతర ఖర్చులు పోగా, 27 లక్షల 50 వేల లాభంతో పెట్రోల్ బంక్ కొనసాగుతిండనాయ మహిళా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వెంకట్ రాములు, డిపిఎం జయన్న తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ 103వ,జయంతి వేడుకల నిర్వహణ

**వడ్డేపల్లి మే 28(ప్రజా జ్యోతి):**
తెలుగు జాతి ముద్దుబిడ్డ,నందమూరి తారక రామారావు 103వ,జయంతి వేడుకలను శాంతినగర్ మున్సిపాలిటీలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,“తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పీఠం వరకు వినిపించిన మహనీయుడు ఎన్టీఆర్.పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు”అని కొనియాడారు.అలాగే,సినీ రంగంలో రాముడిగా,కృష్ణుడిగా నటించి తెలుగు ప్రజల ఇళ్లలో దేవుడిగా పూజలందుకున్న ఎన్టీఆర్,రాజకీయాల్లో సామాజిక న్యాయం,పరిపాలన వికేంద్రీకరణ వంటి విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు.గ్రామీణ పేదల ఆత్మగౌరవానికి విలువ తీసుకొచ్చిన మహానేతగా ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని “జోహార్ ఎన్టీఆర్” అంటూ నినాదాలు చేశారు.



# ఉచిత కంటి శిబిరంలో 112 మందికి పరీక్షలు

**–50 మందికి కంటి ఆపరేషన్లు**

**–జిల్లా ఆప్తాలమిక్ అధికారి కొత్ర బాలాజీ**



**నాగర్ కర్నూల్ : మే 28(ప్రజా జ్యోతి)**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గురువారం నాడు పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొత్ర బాలాజీ
గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 112 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 50 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో మహబూబ్ నగర్ లోని లయన్ రాంరెడ్డిఎకంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. రోగులకు శిబిరం లో ప్రత్యేక పరీక్షలుచేసి మందులు అందజేసి ప్రతి ఒక్కరుజీవితకాలము కంటిచూపును కలిగి ఉండుటకు నిత్య భోజనంలో విటమిన్ ఏ కూడిన క్యారెట్, ఆకుకూరలు,చేపలు,ఆహార పదార్థాలు అధిక మొత్తంలో తినాలని సూచించారు.కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి,సురేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**– సామూహిక ఈదుల్-అదా నమాజ్‌లో పాల్గొన్న ముస్లిం సోదరులు**



**మిడ్జిల్, మే 28 ( ప్రజా జ్యోతి )**
బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో సామూహిక ఈదుల్-అదా నమాజ్ నిర్వహించారు. ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లాహ్ కృప కోసం ప్రార్థించారు.ఈ సందర్భంగా మత గురువులు బక్రీద్ పండుగ ప్రత్యేకతను, త్యాగనిరతిని, మానవ సేవ గొప్పతనాన్ని సందేశాల రూపంలో ముస్లిం సోదరులకు వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.తర్వాత గ్రామంలోని దర్గాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి నుంచి పూర్వీకుల సమాధుల వద్దకు చేరుకొని పూలు చల్లి వారిని స్మరించుకుంటూ నమాజ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం కుటుంబాలు తమ ఇళ్ల వద్ద పొట్టేళ్లు, మేకలను కుర్బానీ ఇచ్చి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

# ధరూర్ మండలంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

ధరూర్ మే 28(ప్రజా జ్యోతి):ధరూర్ మండలంలో బక్రీద్ పండుగను గురువారం ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంతో పాటు,ఉప్పేరు,చింతరేవుల వద్ద ఉన్న ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మజీద్ కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.ముస్లీం సోదరులకు యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సమీర్ ముజాహిద్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ధరూర్ ఎస్ఐ నందీకర్ అధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# స్తోమత కలిగిన వారు ఖుర్బానీ ఖచ్చితంగా ఇవ్వాలి

**-ఇస్లాం సూచించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి**
**-ఈద్ ఉల్ అజ్హా లో మౌలానా ఆలీమ్ హాఫీజ్ షాకీర్ సిద్ధిఖి**



**నగర్ కర్నూల్ : మే 28 (ప్రజా జ్యోతి)**

స్తోమత కలిగిన ప్రతి ఒక్క ముస్లిం ఖుర్బానీ ఖచ్చితంగా ఇవ్వాలని ఈద్ ఉల్ అజ్హా లో మౌలానా ఆలీమ్ హాఫీజ్ షాకీర్ సిద్ధిఖి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ఈద్గా వద్ద ఈద్-ఉల్-అజ్హా సందర్భంగా ఆయన ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు.స్తోమత కలిగి ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వకపోవడం ఇస్లాం ధర్మం మార్గదర్శకాలకు విరుద్ధమని సంపాదనతో భోగభాగ్యాలను అనుభవిస్తూ కుర్బానీ,జకాత్‌వంటి ఇస్లాం చూపించిన మార్గదర్శకాల అమలు కు వచ్చేవరకు పేదలుగా సతమతమవడం తగదని తమ వద్ద ఉన్న ఆస్తులు అనుభవిస్తున్న సమయంలో ఇస్లాం చూపిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు.తమ వద్ద ఉన్న స్థిర చర ఆస్తులు,బంగారం వెండి వంటి వస్తువులు అత్యవసర సమయంలో విక్రయించే అవకాశం లేని ఎడల కుర్బానీ జకాత్ ఇచ్చేఅంశం ముందుకు వస్తే ఆర్థిక ఇబ్బందులు అనే సాకుతో పాటించడం లేదని ఇది ఇస్లాం ధర్మంలో విరుద్ధమని కుటుంబంలో సపాదించేవారు ఎంతమంది ఉంటే అందరిపై ఖుర్బానీ వాజిబ్ అంటే (ఖచ్చితం) అనే అంశాన్ని మరువకూడదని



బక్రీద్ అంటేనే త్యాగాలకు ప్రతీక అని అన్నారు. అనంతరం మౌలానా హాఫీజ్ మహబూబ్ అలీ ఆధ్యాత్మిక సందేశం అందిస్తూ ఇస్లాం ధర్మం పవిత్రతను వివరిస్తూ ఇస్లాం ధర్మం చూపిన మార్గంలోని అంశాలను కూలంకుశంగా అమలు చేసినప్పుడే అల్లా కృపకు పాత్రులవుతారన్నారు.

జకాత్,కుర్బానీ అంశాల విషయంలో ముస్లింలు ఎప్పుడు వెనకడుగు వేయకూడదని అన్నారు.ఈద్-ఉల్-అజ్హా నమాజ్,ఖుద్బాను జామమస్జిద్ ఇమామ్ అబ్దుల్ హాఖ్ కుమారుడు మౌలానా హాఫిజ్ అన్వారుల్ హాక్ చదివించి ప్రపంచ శాంతి,దేశం సుభిక్షంగా ఉండాలని,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని,రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని,పాడి పంటలతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి పఠాన్ అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి తోపాటు ఇతర ప్రజా ప్రతినిధులకు,ఇతర పార్టీల నాయకులకు, అధికారులు,అనధికారులకు కృతజ్ఞతలు తెలిపిమున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఏర్పాట్లు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి






**:బాసు హనుమంతు నాయుడు**

మల్దకల్ మే 28(ప్రజా జ్యోతి):గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,రైతులు ఎన్నో ఆశలతో తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే రోజుల తరబడి రోడ్లపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కురిసిన అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయిన వడ్లు పూర్తిగా తడిసి మొలకెత్తిపోయాయని,రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని తెలిపారు.కష్టపడి పండించిన పంట కళ్లముందే నాశనం అవుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.గన్ని బ్యాగులు,హమాలీలు, లారీలు అందుబాటులో లేక రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న ఈ దారుణ పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.గత 25 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో వడ్లు నిల్వ ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ రైస్‌మిల్లుల ప్రైవేట్ దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు.సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.అకాల వర్షాలకు తడిసి మొలకెత్తిన వడ్ల రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకుని నష్టపరిహారం అందించాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పటేల్ జనార్దన్ రెడ్డి,శేఖర్ నాయుడు,చక్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్,రాముడు,పూడూరు రఘు నాయుడు,రమేష్,డ్యామ్ శ్రీను,రాము,వినయ్,తిమ్మప్ప,హరికృష్ణ,మధు,మోహన్,భాస్కర్,నాగరాజు,కృష్ణ, రాజు,మహేష్ తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న తహసిల్దార్ ఝాన్సీ రాణి

మల్దకల్ మే 28(ప్రజా జ్యోతి):ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం మల్దకల్ తహసిల్దార్ ఝాన్సీ రాణి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ వ్యవస్థాపక వంశీయుడు, శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి శేష వస్త్రం,చిత్రపటాన్ని అందజేశారు.కలియుగ వైకుంఠం మల్దకల్ శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం తమ అదృష్టమని తహసిల్దార్ దంపతులు తెలిపారు.



## ఎల్కూర్‌లో ఈవీఎల్ సీజన్-4 వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**మల్దకల్ మే 28(ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని ఎల్కూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఈవీఎల్ సీజన్-4 వాలీబాల్ టోర్నమెంట్‌ను మల్దకల్ ఎస్సై కొండా శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ పి.వినోద్ కుమార్‌తో కలిసి ఆయన టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా క్రీడలు యువతలో క్రమశిక్షణ,ఐకమత్య భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై శ్రీహరి పేర్కొన్నారు.గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయ్ కిరణ్,మాజీ ఉపసర్పంచ్ నరసింహులు,గోపాల్,గంగన్న, తిమ్మన్న,పీటీ రవి,వెంకట్రాములు తదితరులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్ వృథాపై ప్రజల్లో ఆగ్రహం

**- పట్టపగలే వెలుగుతున్న వీధి లైట్లు.. అధికారుల నిర్లక్ష్యమా?**



**మహమ్మూదాబాద్, మే 28 ( ప్రజా జ్యోతి )**
మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధి లైట్లు పట్టపగలే వెలుగుతూ విద్యుత్ వృథాకు కారణమవుతున్నాయి. ఉదయం వెలుతురు వచ్చిన తరువాత కూడా వీధి దీపాలను ఆఫ్ చేయకపోవడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు విద్యుత్‌ను ఆదా చేయాలని అధికారులు ప్రజలకు సూచనలు ఇస్తుండగా, మరోవైపు గ్రామాల్లో లైట్లు నిర్లక్ష్యంగా వెలిగిపోవడం విమర్శలకు దారి తీస్తోంది. అవసరం లేకుండా గంటల తరబడి వీధి దీపాలు వెలగడం వల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనం వృథా కాకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ పెంచి, ఆటోమేటిక్ టైమర్లు లేదా సెన్సార్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన డి.ఎల్ పాండు ముదిరాజ్‌కు ఘన సన్మానం

**జడ్చర్ల, మే 28 ( ప్రజా జ్యోతి )**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది డి.ఎల్ పాండు ముదిరాజ్‌ను ముదిరాజ్ సంఘ నాయకులు ఘనంగా సన్మానిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డి.ఎల్ పాండు ముదిరాజ్ న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు, న్యాయ సేవల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన ఎన్నిక ముదిరాజ్ సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం ఆయనకు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్యదర్శి బయ్యా వెంకటస్వామి ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల నర్సిములు ముదిరాజ్, జడ్చర్ల అధ్యక్షులు గుండె మౌని శేఖర్ ముదిరాజ్, మండల అధ్యక్షులు చీకురి శేఖర్ ముదిరాజ్, గోనెల రాధాకృష్ణ, హనుమాన్, గొడుగు శివ పాల్గొన్నారు.



# బాదేపల్లిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా బక్రీద్ వేడుకలు

- ఈద్గాహ్‌లో వేలాది మంది ముస్లింలతో ఈద్ నమాజ్
- శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక ప్రార్థనలు

జడ్చర్ల, మే 28 ( ప్రజా జ్యోతి )
బాదేపల్లి పట్టణంలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాదేపల్లి ఈద్గాహ్‌లో వేలాది మంది ముస్లింలు సమిష్టిగా ఈద్ నమాజ్ నిర్వహించారు.నమాజ్‌కు ముందు మౌలానా అల్‌హాజ్ హాఫిజ్ మహమ్మద్ అలీముద్దీన్ ఖాద్రీ నక్ష్‌బంది బక్రీద్ పండుగ ప్రాముఖ్యత, ఖుర్బానీ విశిష్టత, ఇస్లామిక్ బోధనలపై ప్రత్యేక ప్రసంగం చేశారు. సమాజంలో ప్రేమ, దయ, త్యాగ భావన పెంపొందాలని పిలుపునిచ్చారు.
ఈద్ నమాజ్‌కు జామా మస్జిద్ బాదేపల్లి ఇమామ్ మరియు ఖతీబ్ హాఫిజ్ మహమ్మద్ ఆరిఫుద్దీన్ నాయకత్వం వహించారు. అనంతరం దేశంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొనాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా ఖాసిం మూసా మమన్ మస్జిద్‌లో ఉదయం 7 గంటలకు బక్రీద్ నమాజ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రార్థనల్లో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
బక్రీద్ సందర్భంగా బాదేపల్లి ఈద్గాహ్‌లో ఉదయం 8:30 గంటలకు ప్రధాన నమాజ్ జరిగింది. ఈద్గాహ్‌కు వివిధ రాజకీయ పార్టీల నాయకులు,



ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర సౌభ్రాతృత్వం, ఐక్యత భావనలను చాటిచెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి. లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈద్గాహ్‌కు చేరుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.

# జూన్ 4,5 తేదీల్లో బీజేపీ జిల్లా శిక్షణ శిబిరం

గద్వాల మే 28(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా శిక్షణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా శిక్షణ ఇన్‌చార్జ్ అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,జిల్లా శిక్షణ శిబిరం జూన్ 4,5 తేదీలలో ఎస్వీ ఈవెంట్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.జూన్ 4వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరం,జూన్ 5వ,తేదీ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ శిక్షణ శిబిరానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణతో పాటు రాష్ట్ర నాయకులు,జిల్లా పదాధికారులు,మండల అధ్యక్షులు,కౌన్సిలర్లు,బీజేపీ నాయకులు కలిపి సుమారు 200 మంది హాజరవుతారని తెలిపారు.శిబిరంలో మొత్తం 11 అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ప్రతి మూడు సంవత్సరాలకు జాతీయ,జిల్లా,మండల స్థాయిల్లో శిక్షణ తరగతులు నిర్వహించడం బీజేపీ పార్టీ ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్సర్ పాషా,జిల్లా శిక్షణ ప్రభారి రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికుమార్ ఎక్బోటే,కేకే రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సమత గౌడ్,కౌన్సిలర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాభావమే నిజమైన మానవత్వానికి నిదర్శనం

- గుమ్మడంలో ఉచిత కంటిపొర చికిత్స శిబిరం ప్రారంభం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు, మే 28 (ప్రజాజ్యోతి): సమాజంలో ప్రతి మనిషి తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని అవసరంలో ఉన్న ప్రజల కోసం, పేదల కోసం, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం ఖర్చు చేయడం గొప్ప విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో బూజల సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటిపొర చికిత్స శిబిరాన్ని జిల్లా అధ్యక్షుడు శివసేనరెడ్డి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంపాదించడం మాత్రమే కాదు, ఆ సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వినియోగించడం నిజమైన మానవత్వానికి నిదర్శనమన్నారు. ప్రజాసేవ అనేది ధనవంతులకే పరిమితం కాదని, మనకు ఉన్న దాంట్లో కొంత పంచుకోవాలనే మనసు ఉంటే ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు. విదేశాల్లో ఉంటూ తమ గ్రామాన్ని గుర్తుంచుకొని తల్లిదండ్రుల పేరుతో వైద్య శిబిరం నిర్వహించిన బీఎస్ఆర్ మెమోరియల్ సొసైటీ వ్యవస్థాపకులు ఖగేందర్ రెడ్డి, హేమసుందర్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డిలను ఎమ్మెల్యే అభినందించారు. సమాజంలో మానవత్వం నిలవాలంటే ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని కోరారు. తాను సర్పంచ్‌గా ఉన్నప్పటి నుంచి పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తున్నానని, ఎంపీపీగా ఉన్నప్పుడు మేఘన అభయహస్తం ద్వారా నిరుపేద కుటుంబాలకు సహకారం అందించామని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని విద్యార్థులు, ఆసుపత్రులు, నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదుకునేలా చట్టపరమైన చర్యలు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం ఇతరులకు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బీఎస్ఆర్ సొసైటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ పుట్ట నాగేష్, ఉపసర్పంచ్ బొల్లి రాజు, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా సమస్యల అధ్యక్షురాలు ఇందిర, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# దళితుల ఐక్యతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలి

- దళితుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలి
- కుల రాజకీయాలతో సమాజాన్ని రెచ్చగొట్టొద్దు
- మాదిగ,మాలల ఐక్యతే సమాజానికి బలం
- దళితులపై ద్వేష వ్యాఖ్యలు ఆపాలి

సామాజిక ఐక్యతను కాపాడుకుందాం దళిత సంఘాల పిలుపు

గద్వాల (ప్రజా జ్యోతి) మే 28:
మాదిగ,మాల, బుడగజంగాల ఐక్య పోరాటానికి పిలుపుజోగులాంబ గద్వాల జిల్లాలో దళిత సంఘాల నాయకులు సామాజిక వర్గాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.రాజకీయ లబ్ధి కోసం కులాల పేరుతో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు విజయ్ ప్రజలను రెచ్చగొట్టడం సమాజానికి హానికరమని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు.పుట్టిన కులాన్ని మార్చుకోవాలని ప్రేరేపించడం ద్వారా సామాజిక ఐక్యత దెబ్బతింటుందని విమర్శించారు.గ్రామాల్లో ఇప్పటికీ వివక్ష, అవమానాలను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్న మాదిగలు, మాలలు,బుడగజంగాల వంటి వర్గాలపై ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని తెలిపారు.గుడుల్లో స్థానం లేకపోయినా, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ శాంతియుతంగా జీవిస్తున్న దళితులపై దాడులు చేస్తామంటూ బెదిరింపులు చేయడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తుందని హెచ్చరించారు.జిల్లాలో దళితుల ఐక్యతను దెబ్బతీసేందుకు కొన్ని వర్గాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.ఈ పరిస్థితుల్లో మాదిగలు, మాలలు,బుడగజంగాలు అప్రమత్తంగా ఉండి పరస్పర ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దళితుల హక్కులు, గౌరవం,సామాజిక సమానత్వం కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చివరగా దళితుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ సంఘీభావం తెలిపారు.



# ఏకలవ్య ఉత్తమ విద్యార్థులకు పురస్కారాల ప్రదానం

-ఎరుకల విద్యార్థులకు సన్మానం

నాగర్ కర్నూల్ : మే 28 (ప్రజా జ్యోతి)

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో ఫంక్షన్ హాల్లో గురువారం ఏకలవ్య ఉత్తమ విద్యార్థుల పురస్కార ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎరుకల ఉద్యోగుల సంఘం,ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటివేషనల్ స్పీకర్ కుతాడి తిరుపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా దళిత బహుజన రాజ్యాధికార సమైక్య రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి రవి,సభ అధ్యక్షులు ఉపాధ్యాయుడు పడిగే శ్రీనివాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు 12 మంది,ప్రథమ సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులు 8 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులు 9 మంది,డిగ్రీ చదువుతున్నవారు 3 ముగ్గురువిద్యార్థిని,విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, శాలువాలు రివార్డులతో సన్మానించి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు. జేఈ మెయిన్స్ సాధించిన విద్యార్థి సిద్దార్థ కు మెమెంటోతో సత్కరించారు.ఎరుకల విద్యార్థులు చైతన్యవంతం కావడానికి విద్యాపరంగా ఎలాంటి నైపుణ్యాలు అధిగమించాలో మోటివేషనల్ స్పీకర్ తిరుపతయ్య సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిరుపతయ్య,డిప్యూటీ తహసీల్దార్,నారాయణ మహబూబ్‌నగర్ ఎరుకల ఉద్యోగుల సంఘం నాయకులు,వెంకట్రాములు, పర్వతాలు,కృష్ణయ్య,తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం అధ్యక్షులు మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే బాలస్వామి,కౌన్సిలర్ పడిగే శంకర్,రేనయ్య,ముత్యాలు పాల్గొన్నారు.
28



# మోడీ కక్షపూరిత విధానాలను మానుకోవాలి

**-- ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం సాధ్యం కాదు**
**-- మోడీ ఈడీలు సిబిఐ లు అవినీతిపరులపై ప్రయోగించాలి**
**-- సిపిఎం నాయకుల పై కాదు**
**-- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్**

నాగర్ కర్నూల్ మే 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
మోడీ ఈడీలకు బేడీలకు బెదరని మచ్చలేని కమ్యూనిస్టు నాయకుడు కేరళ మాజీ సీఎం పినరై విజయన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేశ నాయక్ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోడీ అవలంబిస్తున్న కక్షపూరిత విధానాలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు.
ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్ దేశ నాయక్... మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలన్నీటిని రాజకీయంగా బలహీనపరిచే ప్రయత్నాన్ని వేగవంతం చేసిందని అందులో భాగంగానే కేరళ మాజీ ముఖ్యమంత్రి విజయన్ ఇంటిపై ఈడి సోదాలు జరపడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న నాటకంలో భాగమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ మండిపడ్డారు. ప్రశ్నించే వ్యక్తుల్ని లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు ఈడి సిబిఐ సంస్థల్ని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని సిపిఎం నీతివంతమైన పార్టీ అని ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సిపిఎం సంస్థలపై ఒక కేసు కూడా లేదని అలాంటిది కేరళ మాజీ సీఎం విజయన్ ఇంటి పై సోదాలు జరపడం కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. ఒక వైపు దేశంలో తరచూ పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే అలాంటి సమస్యలు పరిష్కరించకుండా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో ఆయిల్ నిలువలను తగినంత ఉంచడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. గత పది రోజుల కాలంలో పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా




పెంచుతూ సామాన్యులను నడ్డి విడుస్తున్నారని అందులో భాగంగానే ప్రజలను మభ్యపెట్టి వారి ఆలోచనలను పక్కకు తిప్పే విధంగా మోడీ ప్రయత్నించడం దానిలో భాగంగానే పెట్రోల్ డీజిల్ ధరలు ఈ మధ్యకాలంలో ఏడు రూపాయలకు పెంచి ఆయిల్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా మోడీ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. ధరలు తగ్గించకుండా పొదుపు మంత్రం పేరుతో విదేశాలు తిరుగుతున్న మోడీ ఏం పొదుపు పాటిస్తున్నాడని ఆయన విమర్శించారు. బిజెపి నాయకుల ప్రచారాల అర్భాటం తప్ప పొదుపు చర్యలు లేవని ఆయన అన్నారు. మరొకవైపు కేరళలో కాంగ్రెస్ పార్టీతో అంటగలిపి సిపిఎం పార్టీపై ఈడీల సోదాల పేరుతో బెదిరింపులతో ప్రజా పోరాటాలను ప్రజా ఉద్యమాలను పార్టీ క్యాడర్ను దెబ్బతీయలేదని ఆయన సందర్భంగా మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన కక్షపూరిత ధోరణి వినలాడాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధశీ సైదులు మండల కమిటీ సభ్యులు మహేందర్ రవీందర్ శివ సిఐటియు నాయకులువెంకటయ్య లాలు ఆంజనేయులు, దేవేందర్, శంకర్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై, తహశీల్దార్

**- టాస్ వేసిన ఎస్సై రామన్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్**
**- బ్యాటింగ్‌తో యువతను ఉత్సాహపరిచిన అధికారులు**

**చిన్నంబావి, మే 28 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో గ్రామస్థాయి “పెద్దమారూర్ ప్రీమియర్ లీగ్” క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. స్పాన్సర్ల సహకారంతో ఆర్గనైజర్లు రాజ్‌కుమార్, లోకేష్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ని స్థానిక ఎస్సై రామన్ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కేతపగ జయమ్మ–లక్ష్మయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు టాస్ వేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించగా, అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకుని సరదాగా బ్యాటింగ్ చేస్తూ యువతను ఉత్సాహపరిచారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. యువత మద్యం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని ఎస్సై రామన్ గౌడ్ సూచించారు. కార్యక్రమంలో తాజా,





మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం ఓటమికి కే.సి.ఆర్ అహంకారమే కారణం

**-విద్యార్థి జె.ఎ.సి చైర్మన్ పిడపర్తి రవి**

**నాగర్ కర్నూల్ : మే 28 (ప్రజాజ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఓయు జేఏసీ రహీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్సీ,ఎస్టీ,ఓబిసి జాతీయ అధ్యక్షులు ధర్మరాజు మరియు ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల విద్యార్థి జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి,గౌరవ అధ్యక్షులుపాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించకపోవడం వల్లనె ఓటమి పాలైందని ఖజ= అహంకారమే ఓటమి కారణమని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించనట్లైయితె మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. బాబ సహెబ్ అంబేద్కర్ 3 ఆర్టికల్ పేట్టిన భిక్షతోనే సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం జరిగిందని అది గుర్తించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించండం జరిగిందని ప్రభుత్వం నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల విద్యార్థి జేఏసీ చైర్మన్ పిడపర్తి రవి మాట్లాడుతూ నిజమైన ఉద్యమకారులకు 250 గజాల స్థలం,ఫించన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి రవి,రాములు నాయక్, అన్వర్,జయశంకర్,లక్షణ్,నరేందర్,కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## భగీరథ నీటి సరఫరాకు 18 గంటల అంతరాయం

**జడ్చర్ల, రాజాపూర్, బాలానగర్, నవాబుపేట్ మండలాల 191 ఆవాసాలకు ప్రభావం**

**మహబూబ్‌నగర్, మే 28 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జడ్చర్ల ఎన్హెచ్ -44 ఫ్లై ఓవర్ సమీపంలోని జడ్చర్ల--కావేరమ్మపేట సర్వీసు మార్గంలో ఉన్న డిఐ-600 పైపులైన్ ఫ్లడ్ డామేజ్ కారణంగా దెబ్బతినడంతో చేపట్టిన మరమ్మతుల పనుల ప్రభావంతో భగీరథ నీటి సరఫరాకు 18 గంటల పాటు తాత్కాలిక అంతరాయం ఏర్పడనున్నట్లు మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. పైపులైన్ మరమ్మతు పనులు గురువారం పూర్తిచేయగా, శుక్రవారం కాంక్రీట్ ఎన్‌కాస్మెంట్ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దీంతో మే 28 సాయంత్రం 8 గంటల నుంచి మే 29 మధ్యాహ్నం 2 గంటల వరకు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం మధ్యాహ్నం నుంచి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు. ఈ మరమ్మతుల ప్రభావంతో జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని జడ్చర్ల, రాజాపూర్, బాలానగర్, నవాబుపేట్ మండలాల్లోని మొత్తం 191 ఆవాసాలకు భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకుని సహకరించాలని కోరారు.
అదేవిధంగా ఎల్లూరు (కొల్లాపూర్) పంప్ హౌస్‌లో పంపుల ఇంపెల్లర్లు, షాఫ్ట్‌లు, స్లీవ్స్ మరమ్మతు పనుల కారణంగా గత వారం రోజులుగా నాగసాల, మల్లెబోయినపల్లి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు. గురువారం ఉదయం మరమ్మతులు పూర్తికావడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి నాగసాల 77 ఎం ఎల్ డి, మల్లెబోయినపల్లి 10 ఎం ఎల్ డి నీటి సరఫరా పునరుద్ధరించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. శ్రీనివాస్ వెల్లడించారు.

## ప్రసవవేళ ప్రాణ రక్షకుడు- 108

**నారాయణపేట ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి**



నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ తన నాలుగో కాన్పు నిమిత్తం పురిటినొప్పులు ఎక్కువగా కావడంతో మరికల్ 108 అంబులెన్స్ కు సమాచారం అందించింది,సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి,చేరుకొని తిరుగు మార్గమధ్యలో, కిష్టాపూర్ గ్రామం దగ్గర అంబులెన్స్ లోనే టెక్నీషియన్ కృష్ణమ్మ సహాయంతో ఆ మహిళ ఆడ శిశువుకు అంబులెన్స్ లోని జన్మనిచ్చింది, తర్వాత వాడిని దగ్గరలో ఉన్న ధన్వాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యుల పరీక్షించి,తల్లి బిడ్డ క్షేమమని మరియు 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ వినయ్, టెక్నీషియన్ కృష్ణమ్మను బంధువులు మరియు వైద్యులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## త్యాగం, ప్రేమ, భక్తికి ప్రతీక బక్రీద్ : మాజీ మంత్రి

మహబూబ్‌నగర్, మే 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పర్వదినం త్యాగం, ప్రేమ, భక్తికి ప్రతీక అని పేర్కొంటూ, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ప్రార్థనలు ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని అన్నారు.
తెలంగాణలో కుల, మతాల ఐక్యతను పెంపొందించిన ఘనత కె. చంద్రశేఖర్ రావు దేనని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన హయాంలోనే అన్ని మతాల పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని తెలిపారు.
గంగా--జమున తహజీబ్‌ను ప్రతిబింబించేలా తెలంగాణలో అన్ని మతాల ప్రజలు కలిసిమెలసి జీవిస్తున్నారని అన్నారు. గత పదమూడేళ్లుగా రాష్ట్రంలో అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటున్నామని, ఇదే సాంప్రదాయాన్ని భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# మహబూబ్‌నగర్ జిల్లాలో టీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తాం

## గుంజపడుగు హరిప్రసాద్

### గ్రామ గ్రామాన పార్టీ విస్తరణకు కృషి చేస్తామని నాయకుల వెల్లడి

మహబూబ్‌నగర్, మే 28 ( ప్రజా జ్యోతి )

మహబూబ్‌నగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తామని మహబూబ్‌నగర్ తెలంగాణ రక్షణ సేన అబ్జర్వర్ గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.
నియోజకవర్గ ఇన్‌చార్జ్ నందిని ప్రభాకర్, అబ్జర్వర్ సౌజన్య రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత నిరుద్యోగులు, ఉద్యమకారులు, అణగారిన వర్గాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో కవితక్క నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ప్రజలు ఆశించిన "నీళ్లు -- నిధులు -- నియామకాలు" లక్ష్యాలను గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన కవితక్క నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ విద్య, వైద్యం, రైతాంగం, కార్మికులు, యువత మరియు సామాజికంగా వెనుకబడిన




వర్గాలకు న్యాయం చేసే దిశగా పాంచజన్యం పూరించిందన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో నిజమైన సామాజిక న్యాయం సాధ్యమయ్యేది టీఆర్ఎస్ పార్టీ ద్వారానేనని పేర్కొన్నారు. రాజ్యాధికారం సాధించి తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చేందుకు పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట రామమూర్తి, మహబూబ్‌నగర్ నియోజకవర్గ అబ్జర్వర్ సౌజన్య రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జి నండిల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు జేపీ శ్యాంప్రసాద్, బి. పూర్ణచంద్ర గౌడ్, మల్లేష్ యాదవ్, మంజులాదేవి, మహేందర్, నర్సింలు, సురేష్, లక్ష్మీనారాయణ, జడ్చర్ల ఉస్మాన్, బిర్లా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు



**పెబ్బేరు, మే 28 (ప్రజాజ్యోతి):**
పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పెద్ద మద్దిలేటి, మౌలాలి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు యాపట్ల రాంరెడ్డి, గొల్ల బీముడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని నాయకులు కమ్యూనిస్టు నేతలపై ఈడి దాడి చేయడం దారుణం

## సోదాలు తరవాత వట్టి చేతులతో ఈడి తిరిగి వెళ్లడం మోడీ సిగ్గుతో తలదించుకోవాలి.

**నారాయణపేట ప్రతినిధి మే 28 ప్రజా జ్యోతి**
సుదీర్ఘకాలం పాటు కేరళం ముఖ్యమంత్రిగా పని చేసిన సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ తినరాయ్ విజయ విజయం నివాసంపై ఈడి దాడులు చేయడం బిజెపి రాజకీయ కక్ష కక్ష రాజకీయ కక్ష దాడి తప్ప మరొకటి కాదని సిపిఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి విమర్శించారు ఈడి దాడిని నిరసిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న కమ్యూనిస్టు నేతలను అప్రతిష్ట పాలు చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలో భాగంగానే ఈడిని దాడికి పంపారని ఆరోపించారు.
పినరాయి విజయన్ ఇంట్లో అన్ని విధాలుగా శోధన చేసిన ఈడి చివరకు ఒట్టి చేతులతో తిరిగి వెళ్లిందని అన్నారు .బిజెపి రాజకీయ సంస్థగా ఈడి మారిపోయిందని విమర్శించారు .ప్రతిపక్ష నాయకులపై ఈడిని సిబిఐని ప్రయోగించి తన పార్టీలోకి కలుపుకొని దుష్ట సంస్కృతికి బిజెపి




పాల్పడుతుందని విమర్శించారు.రాజ్యాంగ సంస్థలను స్వతంత్రంగా పని చేయకుండా బిజెపి తోక సంస్థలుగా మారిపోయే కుసంస్కృతికి మోడీ తెరతీసారని అన్నారు .
ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఉద్మల్గిద్దా గోపాల్, బండమీది బలరాం ,సిపిఎం జిల్లా నాయకులు కె కాశప్ప సిపిఎం నారాయణపేట పట్టణ నాయకులు సోఫీ మజార్ హుస్సేన్, సిపిఎం నాయకులు ప్రకాష్ ,గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బక్రీద్ వేడుకలు



**నాగర్ కర్నూల్ : మే 28 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గురువారం "బక్రీద్" పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు జిల్లా కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ఈద్గాలు,మస్జీద్ ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముస్లిం సోదరులకు హిందూ సోదరులు ఈద్గాల వద్దకు చేరుకొని మైనారిటి సోదరులతో ఆలింగనం చేసుకుని "ఈద్ ముభారక్" అంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు,కార్యకర్తల ఇళ్లకు వెళ్లి బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# నందమూరి తారకరామారావు 103 వ.జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించిన తెలుగు దేశం పార్టీ అభిమానులు.

**కొల్లాపూర్ మే 28 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ కేంద్రము లో ఎన్టీఆర్ చౌరస్తా దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి 13వ జన్మదిన వేడుకలను అంగరంగ వైభోగంగా ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీ రామారావు తెలుగు చలనచిత్ర రంగానికి మరియు రాజకీయాలకు వన్నెతెచ్చిన నందమూరి తారక రామారావు.
ఆమహానుభావుడే మన కోసం జీవో 98 విడుదల చేసి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మహానేత నందమూరి తారక రామారావు. కానీ ఆయన కలలు, మన ఆశలు ఇప్పటికీ నెరవేరలేదు.ముఖ్యమంత్రులు.మారినా,ప్రభుత్వాలు మారినా నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు మాత్రం దక్కలేదు. ఎన్నో ఏళ్లుగా ఆశతో ఎదురుచూస్తున్న మా కుటుంబాలు ఇప్పటికీ రోడ్డున పడిన పరిస్థితుల్లోనే జీవనం సాగిస్తున్నాయి.ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా ఆయన ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుంటూ, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 98 అమలు చేసి, నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# ఈ నెల 31న, ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

## -బరిలో ఇద్దరు అభ్యర్థులు

నాగర్ కర్నూల్ : మే 28(ప్రజా జ్యోతి)
ఈ నెల 31న,నాగర్ కర్నూల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించనున్నారని జిల్లాఆర్య వైశ్య మహాసభల కన్వీనర్ మాచిపెద్ది శివకుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్ష ఎన్నికకు సంబంధించి మూడు నామినేషన్లు దాఖలు కాగా గురువారం ఎలిమే సత్యం నామినేషన్ ఉపసంహరించుకున్నారని
దీంతో ఎన్నికల బరిలో బిల్ల కంటి హరిబాబుతో పాటు వాస రమేష్ ఉన్నారని తెలంగాణ ఎన్నికల కన్వీనర్ మాచిపెద్ది శివకుమార్ తెలిపారు.ఈనెల 31న ఆదివారం ఉదయం పది గంటల నుండి 5 గంటల వరకు పట్టణ అధ్యక్ష పదవికి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఓటర్ లిస్టు
లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకొని పట్టణ అధ్యక్ష ఎన్నికకు సహకరించాలని ఆయన కోరారు.